ప్రేమ బలి

శ్రీమతి టి. వి. సుబ్బాయమ్మగారు

రత్నగర్భ బీటలువారుటచేనైన అభిద్యోతమన మండుటెండకాసినది. ముదిమిసందెచాయలు ముసిరెను. శర్వరీనర్తకి లాసికతనపువిన్ననువు చాటుచుండెను. కనటుచీకటి ఆమెకుకీల్జడ. కాఱుమొ యిళ్ళదొన్నెలు దానినడిమిచక్కిని తుఱుము గులాబీపూవుపెత్తులు. ఇవతాళించుసీతువుచే శరీరము "జివ్వు" మనినంకటఁబడుచున్నది. నిలువెల్లను శీతలించినది కాపలెను! "బొటబొట" మని యొకటి రెండుకన్నీటిబిందువులు వర్షరూపమున నురిలినవి.

అట్టి వేళగానివేళయందు "శ్యామ" తనపటకుటీరసవిధనిషణ్ణ. మనస్సాస్థ్యములేదు కాబో లును! గుజగుజలాడు లేతసరకు మొక్కలనడుమనున్న వేదికపై కాసెకొంగుపఱచుకొన్నది. ఆమెకు డాచేయియేతలదిండు. అంతలో "నెల్లక్రిందు"గ మేనువాల్చినది. సార్థకముగ గబ్బిమబ్బుల నీక్షించు చున్నది. పిదప విషాదగీతమొకటి గాద్గద్యముతో కూనరాగాన మేళవింపనెంచెను.

పాపము! వాల్లభ్యస్వాదుపిపాస! ఆమెజీవితమే యొకవిషాదగీతి. కనుఁగొలఁకులఁదొరఁగు కన్నీరుచెరువులలో రింగులుగఁజాలువారుచున్నది. ఆమెకు ఊరటపల్కువారెవరు?

పరిచితమైన కాళ్ళసద్దువిని చటాలున లేచినది. కట్టెదిరి నిట్టనిల్చిన కరుణాస్వరూపుఁడు— ప్రియుని సాక్షాత్కారము. అకాలమున అతనిఁగాంచఁగల్గినతోడనే శోకస్థాయిమాఱినది. అనంత శోకనిష్పత్తి కికబీజోత్పన్నదశ యిదియే!

శ్యామ తటాలున మోకరిలినది. దయాళువతఁడులేపనెత్తెను. ఆప్రణయినీమూర్తి బాహులసందిళ్ళ నత్తుకొన్నదతనిని. ఆమెకేశములు, వ్రేళ్ళతో చిక్కుఁదీయునట్లు నిమిరి భ్రూమధ్యమున మూర్కొనినా డతఁడు. దీనికి ఆగాఢతరతమోనిశ్శబ్దమే సాక్షి.

"స్వామీ! ఈజన్మ కింతియేగదా! నాజీవకళిక ప్రేమస్నేహమునంతయు నింకించుకొన్నది. జీర్ణింపకతీరదు. నాఅపరజ్యోతి యిక ప్రకాస్తిఁజెందుఁగాక! ఏఁడుకాలానకైన నొక్కటియైరాల్చు మీయాత్రుకణమే నాయాత్మకు శాంతికరము. ఇదే నమోవాకము. క-డ-సా-రి-ది..."

వృక్షమింకను ఊగులాడుచున్నది! వేల్లితశ్యామామతల్లికి నవనవలతోనిదమ్మృధఃపతనమా? కోమ లత్వమువాడువడు క్లాంతినోర్వలేదు. సద్యోనాశమే వరణీయము దానికి. ఆమె శిరస్సుచిటిలి ముకుర ములు నెత్తురుటోడికలుకట్టినవి. ఏమీ! విధ్యనతిక్రమణీయత?

"దేవీ! ఈహతజీవి కిప్పుడే కార్చిచ్చురగిలింపా?...నీవన్నిటను ధన్యవు! నీది పుణ్యస్త్రీమ..ర.. ణ..ఛీ!...కాకేమున్నది? నా కిక మారకదశయందేని నీపాదసాన్నిధ్యము శరణ్యమగుగాక! ఈజాతను తలవ్రయ్యలుకాదేమి? గట్టిగ మొత్తుకొందును. దేవీ! జన్మాజన్మాలకేని నీతోడిదైనప్రణయబలియే నాయోగ్యత.

దేవా! మాయిర్వురకుగాను నేనొక్కఁడనై దోయిలించుచున్నాను. మాకు యెట్లైనసైక్యమే! శెలవా యిక!"